# ఆగని నిర్బంధకాండ

- సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు, మాజీ సర్పంచులపై పోలీసుల ఉక్కుపాదం
- మంత్రుల పర్యటన నేపథ్యంలో అరెస్ట్



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి ఠాణాలో మధుతో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, నేతలు

సిరిసిల్ల రూరల్/ చందుర్తి, మే 16: ప్రజా సమస్యల పరిష్కారం, పెండింగ్ బిల్లుల కోసం పోరాడే బీఆర్ఎస్ నేతలు, మాజీ సర్పంచులపై కాంగ్రెస్ సర్కారు నిర్బంధకాండ కొనసాగుతున్నది. శుక్రవారం జిల్లాలో మంత్రుల పర్యటన నేపథ్యంలో నిరసనలు చేయకుండా పోలీసులతో ఉక్కుపాదం మోపింది. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధును ముందస్తు అరెస్ట్ చేశారు. ఉదయాన్నే ఆయన నివాసానికి వెళ్లి, అదుపులోకి తీసుకుని, ఠాణాకు తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పార్టీ నేతలు ఠాణాకు వెళ్లి మధుకు సంఘీభావం తెలిపారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే చందుర్తి మండలం రామన్నపేటలో మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు దుమ్ము అంజయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని ఠాణాకు తరలించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా తమ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నని, నిర్బంధాలు, అరెస్టులతో తమ అణిచివేయాలని చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులను నిరసిస్తూ రానున్న రోజుల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తంగళ్లపల్లిలో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, కేటీఆర్ సేన మండలాధ్యక్షుడు నందగిరి భాస్కర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కోడి అంత య్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, గుండుప్రేమ్‌కుమార్, సురభి నవీన్‌రావు, జాగృతి మండలాధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, బండి జగన్, కడారి నవీన్‌రెడ్డి, మల్లారపు నరేష్ తదితరులు ఉన్నారు.

# మంత్రులు వస్తేనే ధాన్యం కొంటరా..?

- రుద్రంగి హెలీప్యాడ్ వద్ద రాత్రికి రాత్రే 10 లారీల ధాన్యం తరలించిన్రు..
- మిగిలిన కేంద్రాల్లో వెంటనే కొనాలి
- మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, మే 16: రుద్రంగిలో మంత్రుల పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ వద్ద ఉన్న ధాన్యాన్ని రాత్రికి రాత్రే కొని 10 లారీల్లో తరలించారని, మరి మిగిలిన కేంద్రాల్లో ఎప్పుడు కొంటరో చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం రుద్రంగిలోని కొనుగోలు కేంద్రాలను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం 50 శాతం కూడా కొనలేదని, ఎక్కడికక్కడ రాశులు పేరుకుపోయాయన్నారు. కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని, రైతుల బాధలు పట్టించుకోరా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రుల పర్యటన కోసమే హెలీప్యాడ్ వద్ద ఉన్న ధాన్యాన్ని రాత్రికి రాత్రే కొనుగోలు చేసినట్లే మిగిలిన కేంద్రాల్లో కొనాలని డిమాండ్ చేశారు. త్వరలోనే రుతుపవనాలు వచ్చే అవకాశమున్నందున వెంటనే అప్రమత్తం కావాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నా యకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కంటె రెడ్డి, కొడగంటి శ్యామ్, నాగులపెల్లి రవి, తలారి నర్సయ్య, ఉప్పులూటి గణేశ్, గెంటె ప్రశాంత్, దయ్యాల నారాయణ, మోహన్, గంగాధర్, గంగారెడ్డి, నరేష్, మణిదీప్, బాబా పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రముఖులు



'నమస్తే తెలంగాణ' దినపత్రిక కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు కూతురు వివాహం శుక్రవారం రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లి ఎక్స్‌రోడ్ వద్ద వసుధ కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె, మాజీ ఎమ్మెల్సీ నారదాసు, వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్ఎస్ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు జీవీఆర్, తోట ఆగయ్య, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. – రామడుగు, మే 16

# దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం

- ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- రుద్రంగిలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో కలిసి పర్యటన



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రుద్రంగి, మే 16: రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం–2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పాల్గొని, మాట్లాడారు. ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా దేశంలోని 18 రాష్ట్రాల్లోనే అధ్యయనం చేసి చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న సాధాబైనామా సమస్యలకు చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని వివరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మరో రెండు రోజుల్లో వేములవాడ నుంచి ముంబైకి ప్రత్యేక బస్సును వేస్తామని, రుద్రంగి బస్టాండ్ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రుద్రంగిలో భూ భారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రుద్రంగి, భీమారం మండలాల్లో రెవెన్యూ, ప్రభుత్వ కార్యాలయాలు, వేములవాడలో రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మించాలని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లాగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. అనంతరం మండల కేంద్రంలో మంజూరైన 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, రోండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, పంద్ర నారాయణ, వినోద్, ఎస్పీ మహేశ్ బి గితే, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయ్, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్ అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్య, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్, డీఆర్‌డీవో శేషాద్రి, తహసీల్దార్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు



మాట్లాడుతున్న బండి జగన్

సిరిసిల్ల రూరల్, మే 16: ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరని, ప్రశ్నించే గొంతులను నొక్కివేయలేరని తంగళ్లపల్లి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండి జగన్ పేర్కొన్నారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధును ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కడారి నవీన్‌రెడ్డి,నేరేళ్ల అనిల్‌గౌడ్, అంకారపు మహేందర్ ఉన్నారు.

## ఫార్మసీ ఆఫీసర్ల కార్యవర్గం



సతీశ్ రాజ్ కుమార్

వేములవాడ, మే 16: రాజన్న సిరిసిల్ల జిల్లా ఫార్మసీ ఆఫీసర్ల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరి ఉదయ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో అధ్యక్షుడిగా సతీష్, ఉపాధ్యక్షులుగా విజయ్ ప్రకాశ్, శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా తోట రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఉమా, సుదర్శన్, రజిని, కోశాధికారిగా స్రవంతి, సీనియర్ సలహాదారులుగా మతిన్, శిరీష, రాజ్యం, సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకన్న, సభ్యులుగా రమ్య, భాగ్యలక్ష్మి, యమున ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టుల పేరును ఫార్మసీ ఆఫీసర్‌గా మారుస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి రజిత, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అంజిలా, డాక్టర్ అనిత హాజరయ్యారు.

## కోనరావుపేట వాసికి డాక్టరేట్

కోనరావుపేట, మే 16: మండల కేంద్రానికి చెందిన మెట్టు సంయుక్త ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టరేట్ పట్టా పొందారు. 'సమాజంలో మహిళలకు అణిచివేతల నుంచి విముక్తి కలిగిందంటే చదుకోవడం వల్లనే' అనే అంశంపై పరిశోధన చేయగా డాక్టరేట్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## డెంగీ నివారణ ప్రజలతోనే సాధ్యం

వీర్నపల్లి, మే16: డెంగీ నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సూచించారు. డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. అంతకుముందు పీహెచ్‌సీ నుంచి బస్టాండ్ కూడలి దాకా ర్యాలీ తీశారు. ఇక్కడ పీఎంహెచ్‌ఎన్ డాక్టర్ ఆంజలి, మలేరియా పీవో డాక్టర్ అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చౌడలమ్మ కల్యాణ వేడుకల్లో చల్మెడ



అమ్మవారి కల్యాణ వేడుకల్లో చల్మెడ

కోనరావుపేట, మే 16: నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో జరిగిన చౌడలమ్మ కల్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మల్కపేటకు చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ చాట్ల రాములు కూతురు వివాహం ధర్మారంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో జరుగగా, హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, దేవయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

# సేవలో యువజన సంఘాలు ముందుండాలి

- ఆర్అండ్‌బీ శాఖ రిటైర్డ్ అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి



సన్మానం అనంతరం క్లబ్ పాలకవర్గ సభ్యులతో నేతలు

సిరిసిల్ల రూరల్, మే 16: సమాజ సేవలో యువజన సంఘాలు ముందుండాలని ఆర్అండ్‌బీ శాఖ రిటైర్డ్ అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి సూచించారు. శుక్రవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ క్లబ్ పాలకవర్గ అభినందన సభకు మాజీ ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బాలసాని పర్శరాములు గౌడ్, ఉపాధ్యక్షుడు సుద్దాల కరుణాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, కోశాధికారి కోడం శ్రీధర్, సహాయ కార్యదర్శిగా అడ్డగట్ల ప్రవీన్, సాంస్కృతిక కార్యదర్శిగా జిందం సంతోష్‌ను సన్మానించి, అభినందించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్, మోర రాజు, రాంలింగారెడ్డి, ఇటుకల మహేందర్, ఆదర్శయూత్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

- బడిబాటలో ఉపాధ్యాయులు
- పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటన



వేములవాడలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

బోయినపల్లిరూరల్, మే16: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు కోరారు. శుక్రవారం జిల్లాలోని పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయినపల్లి మండలం కోరం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా బోధన జరుగుతున్నదని, అదే స్థాయిలో ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటివి అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు జలంధర్, పరుశురామ్ ఉన్నారు.

వేములవాడ, మే 16: వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులను కల్పించి ఉచితంగా విద్యను అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఇక్కడ పాఠశాల హెచ్‌ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, మే,16: బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కోరారు. శుక్రవారం పేరేంట్స్ కమిటీ సమావేశాన్ని పురస్కరించుకొని గ్రామంలో బడి బాట నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని, ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ హెచ్‌ఎం ఉపేందర్, పీఎస్‌హెచ్‌ఎం సంధ్యారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీలత, గ్రామ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

చందుర్తి, మే 16: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు కటుక ముఖేష్ పేర్కొన్నారు. శుక్రవారం సనుగుల గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఇక్కడ ఉపాధ్యాయులు, గ్రామస్తులు జువ్వాజి నాగరాజు గౌడ్, శనిగారపు స్వామి, మల్యాల పరుశరాములు, సురేందర్, ప్రదీప్ కుమార్ ఉన్నారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

ఇల్లంతకుంట, మే 16: జవారుపేట గ్రామానికి చెందిన మెరుగు సంతోష్ గౌడ్ (35) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్ గ్రామంలో పత్తి వ్యాపారంతోపాటు బెల్టు షాపు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అయితే వ్యాపారంలో నష్టం రావడంతో కొద్దిరోజులుగా మనోవేదన చెందుతున్నాడు. శుక్రవారం తన మినీ వ్యాన్‌లో గాలిపెల్లి శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు పలువురు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి 108 వాహనంలో దవాఖానకు తరలించే ప్రయత్నం చేస్తుండగా అప్పటికే మృతి చెందాడు. సంతోష్‌కు భార్య జ్యోతి, కూతుర్లు శృతి, హర్షిత, కుమారుడు విశిత్ ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## రైతులకు అవగాహన

రుద్రంగి, మే 16: కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో దేగావత్‌తండాలో రైతులకు మక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులపై శుక్రవారం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఉషారాణి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మక్కజొన్న పంట ప్రాముఖ్యతని వివరిస్తూ అధిక విస్తీర్ణంలో సాగు చేయాలని సూచించారు. 50 మంది రైతులకు టర్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. అనంతరం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా ఉపయోగం, వాడకం, చీడపురుగుల నివారణ, పంట బీమా వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల డీన్ కేబీ సునిత దేవి, శాస్త్రవేత్తలు మధుకర్, శ్రావణి, రమేశ్, హిందూజ, ఏడీఏ రామారావు, ఎఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, వెంకటేష్, ఆయిల్ ఫామ్ కంపెని మేనేజర్ ప్రేమ్, రైతులు పాల్గొన్నారు.

## కాలువలోకి దసూకెళ్లిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

వేములవాడ, మే 16: వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రహదారిలో కట్టు కాలువలోకి ప్రమాదవశాత్తు కారు దూసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. జగిత్యాల వైపు నుంచి వస్తున్న మారుతి ఆల్టో కారు అదుపుతప్పి కాలువలోకి వెళ్లగా, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్రేన్ సాయంతో కారును బయటకు తీశారు.

## కంచర్లలో డెంగ్యూ కేసు నమోదు!

వీర్నపల్లి, మే16: మండలంలోని కంచర్లలో డెంగ్యూ కేసు నమోదైనట్లు శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఒడ్డెరకాలనీకి చెందిన ఓ వ్యక్తికి వారం రోజుల నుంచి జ్వరం తగ్గకపోవడంతో ఎల్లారెడ్డిపేటలోని సీహెచ్‌సీకి తీసుకెళ్లగా, పరీక్షల్లో డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు తెలిసింది. సదరు వ్యక్తిని ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

## బీఆర్ఎస్ నేతల పరామర్శ

సిరిసిల్ల రూరల్, మే,16: మండెపల్లి మాజీ సర్పంచ్ శివజ్యోతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గనప మదన్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. శివజ్యోతి తల్లి ఇటీవల అనారోగ్యంతో దవాఖానలో చేరగా, శస్త్ర చికిత్స జరిగింది. శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, నవీన్‌రావు, ముత్యం రెడ్డి ఉన్నారు.



శివజ్యోతితో మాట్లాడుతున్న నేతలు

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Thirthala Kanakavva, W/o. Kanakaiah, Aged 47 Yrs, Occ: House Hold, R/o. H.No. 3-13, Venkatraopally, Narsingapur, Boinpally Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open plot no. 7/2, in sy.no. 354/ఈ, Area: 159 Sq.Yds, situated at Venkatraopally H/o. Narsingapoor V/o Boinpally Mandal and with in the limits of Venkatraopally, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: 9' feet Road of Vendee
South: open place of Cheluka Lingaiah
East: open place of Thirthala Sadaiah
West: open place of Thirthala Veeresham

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Bathula Komaravva, W/o. Yellaiah, Aged 47 Yrs, Occ: House wife, R/o. H.No. 1-24/1, Kondapuram v/o Konaraopet M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place, in Sy.No. 160/B, Area: 907.50 Sq.Yds, equal to 762.30 Sq.Mts, situated at Nampally v/o Vemulawada M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: open place of Ganta Sammakka
South: open place of Banda Mallesham
East: Road
West: open place of Chirram Gantaiah

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Pochaveni Padma, W/o. Nagesh, Aged 47 Yrs, Occ: Agriculture, R/o. H.No. 2-52, Ragudu, Sircilla Town and Mandal, Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place, Area: 182.71 Sq.Yds, Equl to 152.76 Sq.Mtrs, in Sy.No. 1229G/1/2, situated at Nearest to the H.No. 2-60 of Ragudu-2, Ragudu, Sircilla Town and Mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: 18'-0" Road
South: Agriculture land of Donor
East: open place of Pochaveni Renuka
West: 18'-0" Road

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to 1) Koppula Anjali, W/o. Madhu, 2) Koppula Madhu, S/o. Ramaiah, Occ: Business, Both R/o. H.No. 1-63, Gundannapalli v/o Boinpally M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open plot part of No. 6, Area: 125.27 Sq.Yds, in Sy.No. 1528/A, 1541/A, 1528/B, 1541/B & 1542/A, situated at Nearest to H.No. 3-5-22/A/3, Shanthinagar Locality of Sircilla Proper & Mandal, Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: open place of others
South: House of Vendors
East: House of Akena Rajesham
West: 24'-0" wide Road

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Nunagonda Madhu, S/o. Komuraiah, Aged 40 Yrs, Occ: Business, R/o. H.No. 3-116/ఏ, Pothur v/o Ellanthakunta M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open plot No's: 41 & 42, Area: 400 Sq.Yds, Equl to 336 Sq.Mts, in Sy.No. 389/అ,ఆ,ఇ & ఈ, situated at Muskanipet v/o Ellanthakunta M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: open plot No's 34 & 35 of others
South: 21' Road
East: open plot No 43 of others
West: open plot No 40 of others

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Malavath Padma, W/o. Thirupathi, Aged 42 Yrs, Occ: House Wife, R/o. H.No. 2-117/8, Chimanpalle, Nizamabad Mandal and Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open plot no. 29, sy.no. 322ఆ, Area: 150 Sq.Yds, situated at Marupaka v/o Vemulawada M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: 30'-0" feet Road
South: open plot no. 47
East: open plot no. 30
West: open plot no. 28

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189